క్లుప్తంగా

బంగారు మీసాలు, కళ్లు, నామాలు వితరణ



గార్ల: గార్లకు చెందిన దాత పుల్లఖండం కనకశేఖరం మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామికి రూ.90వేల విలువ గల బంగారు మీసాలు, కళ్లు, మూడు నామాల వస్తువులను ఆదివారం సమర్పించారు. కార్యక్రమంలో దాత కనకశేఖరం భార్య ప్రవీణ, కుమారులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.5.32లక్షల విరాళం



కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు, గ్రామ గౌడ కులస్తులు రూ.5,32,000ల విరాళాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట సంజీవరెడ్డి, సంఘం గ్రామ అధ్యక్షుడు చింతనూర్ వెంకన్న, పెరుమాండ్ల ఎల్లాగౌడ్, మోడెం రవీందర్‌గౌడ్, ఓరుగంటి వెంకన్న, పిచ్చయ్య, ఎదునూరి శ్రీనివాస్, సింగంశెట్టి ఏకాంతం, వెంకట్రాంనర్సయ్య, పెద్దగాని రవి, దినేష్ పాల్గొన్నారు.

రూ.90వేల అందజేత

కేసముద్రం: మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో కోయగూరి యాకుబ్‌రెడ్డి, నీరజ దంపతుల కుమార్తె వనితారెడ్డి వివాహం ఆదివారం జరిగింది. ఈమేరకు రెడ్డిమ్యారేజ్ ఫండ్, కేసముద్రం ఆధ్వర్యంలో వివాహ వేదికపై పెళ్లికూతురుకు రూ.90వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, కార్యదర్శి వేముల సతీష్‌రెడ్డి, కోశాధికారి యాకుబ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సమ్మిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

హక్కులతోనే సామాన్యుడికి రక్షణ



నెహ్రూసెంటర్: బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులతోనే సామాన్యులకు రక్షణ కలుగుతుందని జర్నలిస్టు మట్టూరి నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉన్న రాజ్యాంగానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మట్టూరి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు సంబంధించిన హక్కుల కోసం హైకోర్టును ఆశ్రయించగా సానుకూలంగా స్పందించడం సంతోషకరమన్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో గంగమ్మ గుడి నిర్మాణ పనులను ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ ప్రారంభించారు. ఆదివారం గ్రామంలో గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాలు చౌహన్, ఉప్పలయ్య, కొత్త వీరారెడ్డి, హనుమంతరావు, లింగయ్య, మల్లారెడ్డి, బిక్షం, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి



డోర్నకల్: అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే భజన మాని మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని డోర్నకల్ మున్సిపాలిటీ నాయకులు ఎల్లావుల హరికృష్ణ అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమావేశంలో జోడో యాత్రలో పీసీసీ నేత రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలన్నీ నిజమేనని అన్నారు. రేవంత్‌రెడ్డి ఆరోపణలతో అధికార నాయకులకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. సమావేశంలో తారాచంద్, ఖాదర్‌బాబా, ప్రవీణ్‌బాబు, విజయ్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



పెద్దవంగర: మహిళ అదృశ్యమైన సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఏఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన కనుకుంట్ల ఎల్లమ్మ(52) భర్త కొమురయ్యతో కలిసి గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. శనివారం ఎప్పటిలాగే కూలి పనులకు వెళ్లిన ఎల్లమ్మ సాయంత్రం అయినప్పటికీ తిరిగి రాక పోవడంతో చుట్టుప్రక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ తెలియలేదు. కూమారుడు నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

సొంత భవనాలు కరువు

- అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు
- అరకొర వసతుల మధ్య నిర్వహణ

పెద్దవంగర: ఈ ఫొటోలో కనిపిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం మండలంలోని కాన్వాయిగూడెం గ్రామంలోది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల్లో 22ఏళ్లుగా ఈ భవనంలో నుంచి ఐసీడీఎస్ ద్వారా చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు సేవలందిస్తున్నారు. ఈసెంటర్‌లో 25 మంది పిల్లలు ఉన్నారు. ఇటీవల ఈ పాఠశాల మన ఊరు–మన బడి కార్యక్రమానికి ఎంపికైంది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో తొలగించాలని అధికారుల ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇటీవల నూతనంగా వంటగది కోసం నిర్మించిన భవనంలోకి వెళ్లే క్రమంలో అందులో సైతం ఉండకూడదు వేరే ప్రైవేట్ భవనంలోకి వెళ్లాలని స్థానిక పాఠశాల హెచ్ఎం, చైర్మన్ చెప్పడంతో ఉన్న ఫలంగా ఎక్కడికి వెళ్లాలని అంగన్‌వాడీ టీచర్ ఆవేదన వ్యక్తం చేస్తోంది.



కాన్వాయిగూడెంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం



పెద్దవంగరలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

10 కేంద్రాలకే సొంత భవనాలు..

మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో 43కేంద్రాలు ఉన్నాయి. గర్భిణులు 116, బాలింతలు 149, చిన్నారులు 966 మంది ఉన్నారు. కేవలం 10కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 20 అద్దె భవనాలు, 13 ఇతర భవనాల్లో అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నాయి. ఒక్క సెంటర్‌లో కూడా మరుగుదొడ్డి వినియోగంలో లేదు. చిట్యాల, పెద్దవంగర, అవుతాపురం గ్రామాల్లో తప్ప మిగిలిన ఏ ఒక్క సొంత భవనాల్లో విద్యుత్ సౌకర్యం లేదు. ఇలా అసౌకర్యాల నడుమ అంగన్‌వాడీ సెంటర్లు నడుస్తున్నాయి.

ఖాళీ చేయమంటే ఎలా?



అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను కంటికి రెప్పలా కాపాడు కుంటాం. అశ్రద్ధ వహిస్తే రెప్ప పాటున బయటకు వెళ్తారు. ఉన్న ఫలంగా ఖాళీ చేయమంటే చేసేది ఎలా.. వేరే భవనం ఉందని దాంట్లోకి వెళ్లమని పాఠశాల హెచ్ఎం, చైర్మన్ సలహాలు ఇస్తున్నారు. అంగన్‌వాడీకి మంజూరైన భవనంలో గ్రామ పంచాయతీని కొనసాగిస్తున్నారు. ఆ భవనం పనులు పూర్తి చేసి మాకు అప్పగిస్తే బాగుంటుంది.

\- ముత్యం యాదలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్, కాన్వాయిగూడెం

సౌకర్యాల కల్పనకు కృషి



పెద్దవంగర మండల పరిధిలో 43 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. తగినన్ని సౌకర్యాలు లేని మాట వాస్తవమే. సౌకర్యాల కల్పనకు ఉన్నత అధికారుల దృష్టకి తీసుకెళ్లాం. అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కావాలని ప్రతిపాదనలు పంపించాం

\- వంచే కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, పెద్దవంగర

బాలకుమారస్వామి జాతర ప్రారంభం



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

గంగారం: గంగారం మండలంలోని మడగూడెం గ్రామ శివారులోని కృష్ణానగర్‌లో చుంచ వంశీయుల ఆరాధ్య దైవమైన బాల కుమారస్వామి జాతర ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. గిరిజన నృత్యాలు, డోలు వాయిద్యాల గిరిజన సంస్కృతి సంప్రదాయాల నడుమ కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి చుంచ రామకృష్ణ రూ.1,00,016, సారంగధర్ రూ.50వేలు విరాళంగా అందించారు. ఈకార్యక్రమంలో తలపతి చుంచ రాజేశ్వర్‌రావు, పెద్దలు, చుంచ ఎర్రయ్య, సోలం ఆదినారాయణ, రిటైర్డ్ ఏఎస్సై పాపయ్య, సర్పంచ్ వెంకటలక్ష్మీ మహేందర్ పాల్గొన్నారు. బాలకుమార స్వామి జాతరను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలూరి రాజు డిమాండ్ చేశాడు.

వసతులకు దూరంగా డోర్నకల్



మాట్లాడుతున్న లక్ష్మణ్‌నాయక్

డోర్నకల్: నియోజకవర్గ కేంద్రమైన డోర్నకల్ మౌలిక వసతులకు దూరంగా ఉందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. స్థానిక గాంధీ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రమైన డోర్నకల్‌లో పాలకుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు కాకపోవడంతో విద్యార్థుల చదువుల కోసం దూరప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన కార్యాలయాలు స్థానికంగా ఏర్పాటు చేయకపోవడంతో అభివృద్ధిపరంగా డోర్నకల్ వివక్షకు గురైందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం కల్పిస్తే డోర్నకల్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యం కల్పించాలి



మాట్లాడుతున్న యాకయ్య

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రం నుంచి తొర్రూరు డివిజన్ కేంద్రానికి ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య ఆర్టీసీ అధికారులను కోరారు. సంఘ సమావేశం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పైండ్ల యాకయ్య మాట్లాడుతూ.. ప్రతిరోజు జిల్లా కేంద్రం నుంచి తొర్రూరు, నెల్లికుదురు, పెద్దవంగర, దంతాలపల్లి ప్రాంతాలకు ఉద్యోగులు, వ్యాపారస్థులు వివిధ పనుల నిమిత్తం వెళ్తుంటారని, ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలోని తొర్రూరు బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికుల కోసం ఎలాంటి ఏర్పాట్లు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. తొర్రూరు, ఇతర మండలాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు వేచి ఉండేలా షెడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్, మధు, సురేష్ పాల్గొన్నారు.

సీకేఎస్ నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: చైతన్య కళా సమాఖ్య నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మన్నూరు ఉమ, అసోసియేట్ అధ్యక్షులుగా మంగళపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కల్వకొలను జనార్దన్‌రాజు, శ్రీశైలం, బొలగాని శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, దొంగరి శంకర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరనేని పినాకపాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుదారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బాతుక బుచ్చిరాములు, సహాయ కార్యదర్శులుగా రవి, రాంబాబు, కృష్ణారెడ్డి, విప్లవ్‌రెడ్డి, నవీన్, యాకేందర్, వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శులుగా వెంకన్న, ఉపేంద్రచారి, దీప తదితరులు ఎన్నికయ్యారు. మార్చి 12 నుండి 16 వరకు తొర్రూరులో జాతీయ నాటిక పోటీలను నిర్వహించనున్నట్లు నూతన కమిటీ ప్రతినిధులు తీర్మానించారు.

భూమిపూజ

దంతాలపల్లి: మండలంలోని బొడ్లాడ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ జలగం సుష్మగౌడ్ భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరభద్రయ్య, వార్డుసభ్యులు సతీష్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

16నుంచి వాలీబాల్ క్రీడోత్సవాలు

గంగారం: మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఈనెల 16నుంచి 18వరకు వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు యూత్ బాధ్యులు బూర్క యాదగిరి, జెజ్జరి రాము, సిద్దబోయిన పాపరావు, ఈసం వెంకటయ్య తెలిపారు. ఈక్రీడలకు గంగారం, కొత్తగూడ, గూడూరు, బయ్యారం, ఇల్లందు, గోవిందరావుపేట, గుండాల, తాడ్వాయి, కరకగూడెం మండలాల క్రీడాకారులు మాత్రమే ఆహ్వానితులన్నారు. ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి క్రీడల్లో పాల్గొనాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.15వేలు, షీల్డ్, ద్వితీయ రూ.12వేలు, షీల్డ్, తృతీయ రూ.10వేలు, షీల్డ్, నాల్గో బహుమతి రూ.8వేలు, షీల్డ్‌లను అందించడం జరుగుతుందన్నారు. వివరాలకు 94901 91186, 94931 00541, 94926 93228 నంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

గిరిజనుల భూమి కేటాయించొద్దు



మాట్లాడుతున్న వెంకన్ననాయక్

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో సబ్‌స్టేషన్ నిర్మించేందుకు గిరిజనుల భూములను కేటాయించవద్దని సేవాలాల్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న నాయక్ అన్నారు. సాలార్‌తండా గిరిజనులు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసిన ప్రాంతాన్ని సేవాలాల్ సేన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా వెంకన్ననాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల భూములను ప్రభుత్వం తీసుకుని కార్యాలయాల నిర్మాణాలకు కేటాయించడం సరికాదని, గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా గిరిజన ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్, బాదావత్ రాంబాబునాయక్, సురేష్‌నాయక్, బోడ సుమన్, బాధితులు దరావత్ అర్జున్, రవి, కమ్లి, అనిత, సాల్యా, కమ్మ, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుగా ప్రకటించాలి



మరిపెడ రూరల్: మాట్లాడుతున్న ప్రవీణ్‌నాయక్

మరిపెడ రూరల్: జగద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని డోర్నకల్ నియోజకవర్గ సేవలాల్ విద్యార్థి సేన ఇన్‌చార్జ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మరిపెడ మండలం దంటకుంటతండాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌నాయక్ మాట్లాడారు. సేవాలాల్ జయంతిని సెలువు దినంగా ప్రకటిస్తే బంజార జాతి బిడ్డలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. సమావేశంలో రాకేష్, ప్రసాద్, విజయ్, శశి, తరుణ్, వసంత్ పాల్గొన్నారు.

గార్ల: బంజారా గిరిజనులు ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని బీఎస్పీ గార్ల, బయ్యారం మండలాల ఇన్‌చార్జ్ అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహాశివరాత్రి కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

గూడూరు: మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో ఈనెల 16నుంచి 18వరకు మహాశివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక సనాతన శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 16న గురువారం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 6గంటలకు గణపతి పూజ, రుద్ర హోమం మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగును. 17న ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, 9గంటలకు రుద్ర, చండీ, నవగ్రహ, యోగినీ భైరవి హోమాలు నిర్వహిస్తారు. 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 6గంటలకు అభిషేకములు, 8గంటలకు గణపతి పూజ, పుణ్యహవచనము, 10గంటలకు గణపతి, రుద్రహోమం, సాయంత్రం 6గంటలకు పార్వతీ పరమేశ్వరుల ఎదుర్కోలు, రాత్రి 8గంటలకు శివపార్వతుల కల్యాణం, రాత్రి 11గంటలకు ఆలయ కాపరి వీరభద్ర హెచ్చరిక, అర్ధరాత్రి 12గంటలకు లింగోద్భవ రుద్రాభిషేకం పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన పూజారి భానుప్రకాష్‌శాస్త్రి, సతీష్‌పాండ్యే తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బీరం శ్రీపాల్‌రెడ్డి, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఖాళీలను భర్తీ చేయాలి

గార్ల: విద్యా, వైద్య శాఖల్లో ఉద్యోగ ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గార్లలో జరిగిన పీవైఎల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పీవైఎల్ మండల నాయకులు మంగీలాల్ నబి, కృష్ణ, ఉపేందర్, జగన్, నగేష్, లాల, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నెల్లికుదురు: ఓ నిరుపేద యువతి వివాహానికి తండా మహిళలంతా కలిసి ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఇనుగుర్తి మండలం మీట్యాతండాకు చెందిన లలిత రెండు సంవత్సరాల క్రితం తల్లిని కోల్పోవడంతో, ఆమె వివాహానికి తండా మహిళలంతా కలిసి రూ.15వేలతో బంగారం చేయించి అందించారు.

పోలీస్ కళాజాతా

బయ్యారం: శాస్త్ర, సాంకేతికరంగాల్లో అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో ప్రజలు ఇంకా మూఢ నమ్మకాలను నమ్మే ప్రయత్నం చేయొద్దని ఎస్సై రమాదేవి అన్నారు. పోలీస్ కళాజాతా ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు మండలంలోని నర్సాతండాలో మూఢ నమ్మకాలపై కళాజాతా కార్యక్రమం నిర్వహించారు.

రిజర్వేషన్లపై చట్టం చేయాలి

బయ్యారం: చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం కోసం జనాభా దమాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ల కోసం చట్టం చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నోపా లీగల్ అడ్వైజర్ జంపాల విశ్వ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపేటలో నోపా జిల్లా అధ్యక్షుడు కృష్ణప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన నాయీ బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్(నోపా) సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు దయానంద్, యాకయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

'బహిరంగ చర్చకు సిద్ధం'

బయ్యారం: ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ హరిసింగ్‌నాయక్ పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై బహిరంగచర్చకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఇల్లందులో ఇసుకదందా, సింగరేణిలో కమీషన్లు వసూలు చేస్తున్నాడని హరిసింగ్ పై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరిచి ఆరోపణలు చేయటం హాస్యాస్పదమన్నారు.

బండ ప్రకాశ్‌ను కలిసిన నాయకులు



తొర్రూరు: బండ ప్రకాశ్‌కు శాసన మండలి డిప్యూటీ స్పీకర్‌గా అవకాశమిచ్చి సీఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గౌడుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్‌లు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో తొర్రూరు మండల ముదిరాజ్ మహాసభ నాయకులు బండ ప్రకాశ్‌ను సత్కరించారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్, నాయకులు రొయ్యల నాగేశ్వరరావు, గంధం చంద్రమూర్తి పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా దేవేందర్‌రాజు



తొర్రూరు: భట్రాజు సంఘ నూతన జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన ప్రతికంఠం దేవేందర్ రాజు ఎన్నికయ్యాడు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సంఘం కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్.మనోహర్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని శ్రీనివాసరాజు, కోశాధికారిగా నారాయణరాజు, ఉపాధ్యక్షుడిగా సంజీవరాజు, సహాయ కార్యదర్శిగా కృష్ణ మోహనరాజు, కార్యవర్గ సభ్యులుగా కొండం రాజు, సాహితి, లక్ష్మీ నియమితులయ్యారు.

ఎయిడ్స్‌పై అవగాహన

తొర్రూరు: ఎయిడ్స్‌పై ప్రజలను జాగృతం చేసేందుకు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కళా ప్రదర్శన చేపట్టారు. అధికారి రాయిశెట్టి యాకేందర్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, జాగ్రత్తలతో జీవిత కాలాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతినిధులు అచ్చమ్మ, కేశ, పద్మ, కళాకారులు రమేష్, అర్జున్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బయ్యారం: హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రగతిశీల మిల్ అండ్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూమన్న అన్నారు. మండలంలోని గంధంపల్లి–కొత్తపేటలో ఆదివారం నిర్వహించిన హమాలీ యూనియన్ జిల్లా మహాసభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు లింగ్య, జబ్బర్, వెంకటేశ్వర్లు, సక్రు, సత్యం పాల్గొన్నారు.

జీపీ కార్మికుడు మృతి

గార్ల: గార్ల మేజర్ గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్న అక్కి సైదులు(50) ఆదివారం ఉదయం గుండెపోటుకు గురై మృతిచెందాడు. సైదులు భౌతికాయంను సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ దహనసంస్కారాలకు రూ.5వేలు అందజేశాడు. సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు. కుటుంబంలో ఒకరికి పంచాయతీ కార్మికుడిగా ఉద్యోగం ఇస్తామని కుటుంబ సభ్యులకు సర్పంచ్ హామీ ఇచ్చాడు.

'అక్రమంగా కేసు బనాయించారు'

మహబూబాబాద్ రూరల్: భూవివాదంలో గూడూరు పోలీసులు తనతోపాటు తండ్రి, తన కుమారుడిపై అక్రమంగా కేసు బనాయించారని, గూడూరు మండలం ఏపూరు తండాకు చెందిన బానోత్ చందు ఆదివారం తెలిపాడు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. గూడూరు ఎస్సై సతీష్‌ను వివరణ కోరగా 2022 ఆగస్టు నెలలో భూవివాదంపై ఫిర్యాదు సంఘటన స్థలానికి వెళ్లి సిబ్బంది విచారణ జరిపారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందు, అతడి తండ్రి బిచ్యా, కుమారుడు రాకేష్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కురవి: జెడ్పీఎస్ఎస్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1976–77 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు, అప్పటి గురువులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. ఈమేరకు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో నూతక్కి నర్సింహారావు, నాగేశ్వరరావు, దూదికట్ల నాగేశ్వరరావు, వరమ్మ, కాత్యాయని, గుమ్మళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని లాల్ బహదూర్ విద్యానికేతన్ 2002–03 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగింది. కార్యక్రమంలో లాల్‌బహదూర్ విద్యానికేతన్ హెచ్ఎం భూపతి విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు రహీం, కనుపు వెంకటరమణ, సంగీత, విజయలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి యాత్రతో పార్టీ బలోపేతం



మాట్లాడుతున్న సురేష్

పెద్దవంగర: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కానుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సురేష్ మాట్లాడుతూ.. రేపు పాలకుర్తి నియోజకవర్గంలో జరిగే రేవంత్‌రెడ్డి పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. నాయకులు శ్యామ్, రవి, హరికృష్ణ, శ్రీను, సీతారాం నాయక్, సమ్మయ్య పాల్గొన్నారు.

'యాదవబంధు' ప్రకటించాలి

నెహ్రూసెంటర్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులందరికి ప్రభుత్వం యాదవబంధు ప్రకటించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు అన్నారు. మండలం కేంద్రంలోని సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ.. యాదవులు రిజర్వేషన్లు లేక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అసమానతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి యాదవ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే యాదవబంధు ప్రకటించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నేతుల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సంద మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్, జిల్లా కార్యదర్శి చల్లా గోవర్ధన్, జిలుగుల ప్రవీణ్, కత్తుల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.